సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 276 పేజీలు: 8 ఆదివారం 16 -2-2025 వెల: 5/రూ -

# జనాభా ప్రకారమే రిజర్వేషన్లు కల్పించాలి

- విద్య, ఉపాధి, రాజకీయంగా వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే పూర్తిస్థాయి నివేదికను అసెంబ్లీలో పెట్టాలి
- డెడికేటెడ్ కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలి
- బీసీ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశంలో కవిత
- లకినేని సురేందర్‌కు ఖమ్మం జైలులో పరామర్శఖమ్మం

బీసీలకు జనాభా దామాషా ప్రకా రం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడా రు. ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెకల ప్రకా రం చూసినా రాష్ట్రంలో బీసీలు 46శాతం ఉన్నారని, రీ సర్వే చేస్తే మరో 1.5 లేదా 2 శాతం పెరుగుతారని తెలిపారు.

2లో




# తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

- గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం
- రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు
- నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

కందుకూరు %-% రాష్ట్రంలో ఎవరు తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించారు. నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో నేడు జరిగిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

2లో





## గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

- అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు.. సమీక్షలో మంత్రి ఉత్తమ్ హెచ్చరిక
- రాజస్తాన్‌లో జరిగే సదస్సు కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

2లో

## ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

- సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం
- సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి
- హోంమంత్రి అనిత

విజయవాడ: సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు.



## ఉద్యోగ యంత్రాంగంలో ఊచకోతలే!

వాషింగ్టన్, ఫిబ్రవరి 15 : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉద్యోగ యంత్రాంగంలో పూర్తి స్థాయి ప్రక్షాళన మొదలుపెట్టారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న 9,500 మంది సిబ్బందిని ఒకేసారి తొలగించారు.

2లో



# రాజధానిలో ఘోరం..



- రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట..15 మంది దుర్మరణం
- శనివారం రాత్రి ప్రయాణికులతో కిక్కిరిసిన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్.
- న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట..15 మంది దుర్మరణం
- మహాకుంభ్‌మేళా భక్తులతో కిక్కిరిసిన రైల్వేస్టేషన్

దేశ రాజధానిలో ఘోరం జరిగింది. మహాకుంభమేళాకు వెళ్లేందుకు వచ్చిన భక్తులతో కిక్కిరిసిన న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 10 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని వార్తలొచ్చాయి. శనివారం రాత్రి 9.55 గంటలకు 13, 14వ నంబర్ ప్లాట్‌ఫామ్‌ల వద్ద ఈ తొక్కిసలాట జరిగింది.

న్యూఢిల్లీ:ఘటనాస్థలిలో భక్తుల బ్యాగులు, దుస్తులు, చెప్పులు చెల్లాచెదురుగా పడ్డాయి. భయంతో జనం తమ చిన్నారులను భుజాలపైకి ఎత్తుకుని, బ్యాగులు పట్టుకుని పరుగెడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

- మిగతా 2వ పేజీలో



# పార్లమెంట్‌లో ఆమోదం పొందాకే 42% రిజర్వేషన్ల అమలు

ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ముచ్చటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- మార్చి తొలివారంలో రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపుతాం
- పార్లమెంట్‌లో ఆమోదింపజేసే బాధ్యతను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలి
- రాహుల్‌గాంధీ నా బాస్.. ఆయన మాట తప్ప వేరెవరినీ లెక్క చేయనని వ్యాఖ్య
- ప్రధాని కులంపై ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని వివరణ

న్యూఢిల్లీ: రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఇప్పటికిప్పుడు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యం కాదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు పార్లమెంట్ ఆమోదం తప్పనిసరని, వచ్చే నెల తొలివారంలో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని తెలిపారు. పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించే బాధ్యతను రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ బాధ్యత తీసుకోవాలని సవాల్ చేశారు.రాష్ట్రంలో సమగ్రంగా కులగణన చేపట్టామని, అది దేశానికే ఒక రోడ్ మ్యాప్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. కులగణనలో సేకరించిన వివరాల ఆధారంగానే కమిషన్ లేదా అధికారులతో కమిటీ వేసి భవిష్యత్తులో ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయిన సీఎం రేవంత్‌రెడ్డి..

- మిగతా 2వ పేజీలో

# తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై తట్టెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని" చెప్పారు.

## గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులనుఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నీటిపారుదల శాఖపై శనివారం ఆయన జలసౌధలో సమీక్షించారు. రాజస్తాన్‌లో ఈ నెల 18, 19 తేదీల్లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సుకు రాష్ట్ర సాగునీటి రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ వంటి అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు.కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సు కేంద్ర ప్రభుత్వ విధానకర్తలు, నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు. నీటి నిర్వహణ, నిల్వల పెంపుదల, సాగునీటి సామర్థ్యం పెంపు వంటి అంశాలు ఈ సదస్సులో చర్చకు వస్తాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అవలంబిస్తున్న సూక్ష్మ సేద్యం, జలాశయాల్లో పూడికతీత, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అమలు చేస్తున్న ప్రణాళిక, నదుల పరిరక్షణ వంటి విధానాలను జాతీయ వేదికపైకి తెలియజేయాల్సిన అవసరముందని చెప్పారు. సదస్సులో రాష్ట్రం తరఫున ఏర్పాటు చేయనున్న ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడానికి గణాంకాలు, కేస్ స్టడీస్‌తో దృశ్యరూపాలను సిద్ధం చేయాలన్నారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ నీటి పారుదల వ్యూహాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించేందుకు గొప్ప వేదిక కానున్నట్టు ఉత్తమ్ చెప్పారు. గత ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేసినా పరిమిత ఫలితాలనే సాధించిందని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ, డిండి, పాలమూరు%-%రంగారెడ్డి, దేవాదుల తదితర ప్రాజెక్టుల పురోగతిపై అధికారులు ఈ సమావేశంలో మంత్రికి నివేదిక సమర్పించారు.

## జనాభా ప్రకారమే రిజర్వేషన్లు కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆ లెక్కన బీసీ లు 48శాతం ఉంటే%ొ% ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ విద్యా, ఉపాధి రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యా యపరమైన చికులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక అంశంపై ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండాపోతుందని హెచ్చరించారు. వేర్వేరు బిల్లులను పెట్టాలని డి మాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింల మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ఎంతగానో కృషి చేసిందని, అందు లో భాగంగానే పార్టీ పదవుల్లో ఆ వర్గాల వారి కి 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తుచేశారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్నదని చెప్పారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తల ను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నారని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన బీఆర్ఎస్ కార్యకర్త లకినేని సురేందర్‌ను ఆమె ఖమ్మం జైలులో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చ ట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసీఆర్ సై న్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని, కానీ కేసీఆర్‌ను, కేసీఆర్ సైన్యా న్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్‌పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని మండిపడ్డారు. అనంతరం పాండురంగాపురంలో జరిగిన సంత్‌శ్రీ సేవాలాల్ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. గిరిజనలు వారి సంప్రదాయ పద్ధతిలో ఆమెకు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కవిత ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటా రు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మదన్‌లాల్ హరిప్రియనాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలు, రైతు లు, విద్యార్థులు ఇలా ఏ ఒక్క వర్గానికీ సంక్షే మ పథకాలు అందడం లేదని, ఇది పూర్తిగా సంక్షోభ ప్రభుత్వంగా మారిపోయిందని తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఖమ్మంలో బీసీ నాయకులతో నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్సీ కవితకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.

# రాజధానిలో ఘోరం..





తొక్కిసలాటకు కారణాలపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన వెల్లడి కాలేదు. అయితే ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రెండు రైళ్లు ఆలస్యంగా రావడంతో అప్పటికే వేచిఉన్న భక్తులు త్వరగా ఎక్కేందుకు ప్రయత్నించడం, కిక్కిరిసిన జనం కారణంగా తొక్కిసలాట జరిగినట్టు వార్తలొచ్చాయి. ఊపిరాడక స్పృహ తప్పిన కొందరిని సమీప ఆస్పత్రులకు తరలించారు. దాదాపు 12 మందిని లోక్‌నాయక్ జైప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్టు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్ చెప్పారు. ఘటనపై రైల్వే డీసీపీ కేపీఎస్ మల్హోత్రా ట్లాడారు. "14వ నంబర్ ప్లాట్‌ఫామ్ ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగి ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు అక్కడ వేచి ఉన్నారు. అదే సమయానికి రావాల్సిన స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. వాటిని ఎక్కాల్సిన ప్రయాణికులు 12, 13, 14వ నంబర్ ప్లాట్‌ఫామ్‌లపై వేచి ఉన్నారు. దీంతో ప్లాట్‌ఫామ్‌లపై జనం ఊహించనంతగా పెరిగిపోయి చివరకు 14వ నంబర్ ప్లాట్‌ఫామ్, 16వ నంబర్ ప్లాట్‌ఫామ్ ఎస్కలేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. కమర్షియల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్పెక్టర్(సీఎంఐ) తెలిపిన వివరాల ప్రకారం రైల్వేస్ ప్రతి గంటకు 1,500 టికెట్లు విక్రయించింది. ఊహించనంతగా ప్రయాణికులు వచ్చారు.అందుకే పరిస్థితి అదుపు తప్పింది" అని డీసీపీ మల్హోత్రా చెప్పారు. ఘటనపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరిస్థితి ఇప్పుడు అదుపులోనే ఉంది. ఘటనాస్థలికి వెంటనే రైల్వే పోలీస్, ఢిల్లీ పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాలు వెంటనే చేరుకున్నాయి. వారాంతం కావడంతో అధికంగా వచ్చిన భక్తుల రాకపోకల కోసం అదనపు రైళ్లను నడుపుతున్నాం" అని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌చేశారు.

# పార్లమెంట్‌లో ఆమోదం పొందాకే 42% రిజర్వేషన్ల అమలు

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం అక్కడి తుగ్లక్‌రోడ్డులోని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే... "మేం చేపట్టిన కులగణనలో బీసీలు ఆరు శాతం పెరిగారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలు మాత్రమే చూపారు. అందులో బీసీలు 51 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతంకాగా.. మిగతా వాళ్లను ఓసీలుగా చూపారు. మేం చేసిన సర్వేలో మొత్తం ఐదు కేటగిరీలుగా విభజించాం. మా సర్వే ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56 శాతం ఉన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం తీసుకొచ్చి, పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తాం.కేసీఆర్ సర్వేలో ఎస్సీల్లో 82 కులాలున్నాయని చెప్పారు. కానీ ఉన్నవి 59 కులాలే. స్పెల్లింగ్ తప్పుగా ఎంట్రీ అయినా దాన్ని మరో కులంగా చూపారు. లేని కులాలను ఇప్పుడు చూపెట్టాలంటే నేను ఎక్కడి నుంచి తేవాలి? ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసిన నేను పట్టించుకోను. 1994లో ప్రధాని మోదీ లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని నేను చెప్పాను. నేను చేసిన వ్యాఖ్యలను కూడా అంగీకరించాను. కాకపోతే తేదీ, సమయం విషయంలో కొంత తేడా వచ్చింది. కిషన్‌రెడ్డి చెప్పింది నేను అంగీకరిస్తున్నా.. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు. ఆయన హోదాను తగ్గించలేదు. అగౌరవపరిచే విధంగా మాట్లాడలేదు.

కాంగ్రెస్ సీఎంగా నేను ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచన మేరకు నడుచుకుంటా. ఆయన మార్గదర్శకాలను తప్పకుండా పాటిస్తా. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు, ఫిర్యాదులు చేసినా పట్టించుకోను. కేవలం రాహుల్ గాంధే నా బాస్. ఆయన చెప్పినట్టు నడుచుకుంటా. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ నాపై అనేక ఫిర్యాదులు, విమర్శలు వచ్చినా పట్టించుకోలేదు. రాహుల్ ఆదేశాల మేరకు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. పీసీసీ, మంత్రివర్గ విస్తరణ అంశాల్లో కొందరు నాపై అబద్ధపు ప్రచారాలు, ఊహాగానాలు వ్యాప్తిచేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు.."అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సీఎం రేవంత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు.ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఆదేశాలు పాటిస్తాం.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎలా వస్తుందో చూడాల్సి ఉందని.. ఈ విషయంలో అత్యున్నత న్యాయ స్థానం ఆదేశాలను పాటిస్తామని రేవంత్ చెప్పారు. కేటీఆర్ తానే కోర్టు అన్నట్టుగా మాట్లాడుతున్నారని, కోర్టు తీర్పు రాకముందే తీర్పులు ఇచ్చేస్తున్నారని విమర్శించారు. న్యాయ ప్రక్రియకు లోబడే ఈ విషయంలో ముందుకు వెళతామని తెలిపారు. అయితే దానం నాగేందర్ ఒక పార్టీలో గెలిచి మరో పార్టీ గుర్తుపై పోటీచేసిన రుజువులున్నాయి కదా అని మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా... 'గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏ పార్టీలో గెలిచారు? ఏ పార్టీలో మంత్రులుగా పనిచేశారు? నేను ఈ అంశంపై ఫిర్యాదులు చేసినా ఏం జరిగింది?'అని రేవంత్ పేర్కొన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చున్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷-టం÷-మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు.

## ఉద్యోగ యంత్రాంగంలో ఊచకోతలే!

వీరిలో ప్రభుత్వ భూములు, వయోవృద్ధుల సేవలు, ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న కీలక విభాగాల సిబ్బంది కూడా ఉన్నారు. ఇంకా.. అంతర్గత వ్యవహారాల విభాగం, ఇంధన విభాగం, వ్యవసాయ విభాగం, ఆరోగ్య, మానవ సేవల విభాగాల్లోనూ సిబ్బందికి కోత విధించారు. ఫెడరల్ ఉద్యోగస్వామ్యాన్ని స్థిరీకరిస్తామని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పదేపదే చెప్పేవారు. ఇందులోభాగంగానే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలో 'డోజ్' చేసిన సిఫారసుల ఆధారంగా ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏకంగా వేలమందిని ఒకేసారి తొలగించింది. ఉద్వాసనకు గురైనవారిలో ఏడాదికాలంగా ప్రొబేషన్‌లో ఉంటూ ఇంకా పర్మినెంట్ కానివారే ఎక్కువమంది ఉన్నారు. ఇక.. కన్స్యూమర్ ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ బ్యూరో వంటి స్వతంత్ర సంస్థలు సిబ్బంది కొరతతో దాదాపు మూతబడే పరిస్థితి వచ్చింది. బ్యూరోలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందికి సైతం ఉద్యోగాలు ఊడాయి. ఉద్యోగులను పెద్దఎత్తున కోల్పోయిన ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసు విభాగంలో వచ్చేవారం మరిన్ని కోతలు ఉంటాయని రాయిటర్స్ సంస్థ కథనం ప్రచురించింది.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8







# వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరం: మంత్రి డోలా

**కొండపి అస్త్రం ప్రతినిధి:** వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర మహోన్నత కార్యక్రమమని రాష్ట్ర మంత్రి పాల్గొన్నారు. శనివారం కొండపి మండలంలోని జార్లపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు.ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించిన నీటిని డ్రైనేజీలలోకి, రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు తవ్వుకొని వాటిలోకి మళ్ళిస్తే భూగర్భ నీటిమట్టం పెరుగుతుందని మంత్రి చెప్పారు. తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు రోగాలను నివారించవచ్చున్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఇంకుడు గుంతలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ క్రమంలోజిల్లాలో కూడా సుమారు15 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. జార్లపాలెం గ్రామంలో 150 ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండటం ద్వారా మొత్తం ప్రకాశం జిల్లా కూడా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీనెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ఇంకుడు గుంటలు త్రవ్వే కార్యక్రామాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలలో కూడా చెత్తను సేకరించి చెత్తనుండి సంపద సృష్టించడం, చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇంకుడుగుంతల ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ



అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. వీటి నిర్మాణం ద్వారా జార్లపాలెం గ్రామం జిల్లాకే స్ఫూర్తిగా నిలవాలని ఆమె అభిలాషించారు. తడి చెత్తను, పొడి చెత్తను ఇంటి వద్ద ప్రజలు వేరు చేసేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యకర సమాజము ఆవిష్కృతమవుతుందన్నారు. పిల్లలు ఆరోగ్యముగా ఎదిగే అవకాశం కల్పించాలని, వారికి బాల్యవివాహాలు చేయకుండా కనీసం ప్రతి ఆడబిడ్డ డిగ్రీ చదివేలా చూడాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.పరిసరాల పరిశుభ్రత పనుల్లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి, కలెక్టర్ స్వయంగా పాల్గొని స్థానికుల్లో స్ఫూర్తిని నింపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి వనరులను పొదుపుగా వాడుకోవటం, భూగర్భ నీటిమట్టం పెరిగేందుకు తీసుకోవలసిన చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన నాటక ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని స్థానికులతో ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. రెండు డ్వాక్రా సంఘాలకు మూడు లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణాలను ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి , కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.లక్ష్మీ ప్రసన్న, డి.పి.ఓ. ఎల్ జి.వెంకట నాయుడు, డ్వామా పీ.డీ జోసఫ్ కుమార్, జడ్పీ సి.ఈ.ఓ.బి.చిరంజీవి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ.బాల శంకర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, స్థానిక మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తహసిల్దార్ మురళి, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిద్దాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారంవిద్యాలయాల సముదాయమైన ప్రభుత్వ జూనియర్ కాలేజీ, జడ్పీ బాలుర హైస్కూల్ నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ హాస్టల్ పరిసరాలను స్వచ్ఛంగా చేయడంలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం చేపట్టారు. తానే స్వయంగా పరిసరాలలో చెత్తను చీపురు పట్టి శుభ్రం చేసి అక్కడరాళ్ళు ఉండడంతో వాటిని ఒక గుంటలో పడవేశారు. ఆ ప్రాంత పరిసరాలు గుంతలమయంగా ఉండడం గమనించి అవసరం ఐతే మట్టి తోలించి ప్రాంతాన్ని శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అనంతరం విద్యాలయాల సముదాయంలో విద్యార్థులకు డస్ట్ బిన్స్ వాడకం, పర్యావరణ పరిరక్షణ మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, మునిసిపల్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పిఎంఏ జీ వై గ్రామాల్లో అభివృద్ధిపై సమావేశం: ఎంపీడీవో సుజాత



**పొన్నలూరు అస్త్రం ప్రతినిధి :** మండలంలోనిప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన( పీఎంఏ జీ వై) క్రింద ఎంపిక కాబడిన పెద్దవెంకన్నపాలెం గ్రామ పంచాయతీని శనివారం ఎంపీడీవో పి సుజాత తమ సిబ్బందితో సందర్శించారు. గ్రామంలో క్షేత్రస్థాయిసర్వే అభివృద్ధి పనుల గుర్తించు విధానం పై ఎస్సీ కాలనీ ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో కన్వర్జెన్స్ సమావేశం గ్రామ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పిసుజాత మాట్లాడుతూపొన్నలూరు మండలంలో పెద్దవెంకన్నపాలెం గ్రామపంచాయతీ పిఎంఏ జీవై క్రింద ఎంపీక కాబడినధని, కేవలమ్ ఎస్సీసామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా, ఆర్థికంగా, మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీ ల ప్రజలు వుండాలని పెట్టారని చెప్పారు. శనివారం పెద్దవెంకన్నపాలెం గ్రామసభ నిర్వహిస్తున్నామని తెలిపామన్నారు. పిఎంఏ జీవై సంబంధించి చర్చించి10 డొమైన్స్ లో పొందుపరిచిన 50 ఇండికేటర్ల గురించి వివరించడం జరిగిందన్నారు. 10 డొమైన్స్ కి సంబంధించి కాంపొండెంట్స్ లో త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య , ఆరోగ్యం అండ్ సంపూర్ణ పోషణ , హౌసింగ్, ఎలక్ట్రిసిటీ , అంతర్గత రోడ్లు , సోషల్ సెక్యూరిటీ, అగ్రికల్చర్, ఫైనాన్స్ ఇంక్లూషన్ ,డిజిటలైజేషన్, లైవ్లీ హుడ్ వృత్తి నైపుణ్యం సంబంధించి వివరిస్తూ ప్రస్తుత మన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం లో అందిస్తున్న సంక్షేమ ,అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే, కన్వర్జెన్స్ పనులు గుర్తించాలని సవివరముగా వివరించారు.సాంఘిక సంక్షేమ శాఖ నుండీ పీఎంఏ జీవై పథకం లో 20 లక్షలకు సంభందించి విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ (విడిపి) లో అంగనవాడి బాత్రూం లకి, అంతర్గత రోడ్లకి , సిసి డ్రైన్లకి , సామాజిక భవనాలు, త్రాగు నీరు కి, డిజిటలైజేషన్ కి తధితర పనులు కి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోని వెంటనే త్వరిత గతిన లైన్ అంచనా వేసుకొని పీఎంఎ జీవై వెబ్సైట్లో పొందుపరచాలని పంచాయితీ కార్యదర్శులకు చూచించడమైనదని. వర తరిగిన అందుబాటులో ఉన్న 20 లక్షలు మేరకు పనులు గుర్తుంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామములో పర్యటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి సుజాత పిఓపిఆర్డినాగేశ్వరరావు , ఏపీవో మాచర్ల , ఏపిఎం శ్రీనివాస్,పెదవెంకన్న పాలెం గ్రామ నాయుకులు చల్లా శ్రీనివాసులు, తూమాటి చిన్నప నాయుడు, కోయ రాంబాబు ఫీల్డ్ అసిస్టెంట్ చల్లా సురేష్ , పంచాయతీ కార్యదర్శు రవి అంగన్వాడీ కార్యకర్తలు , సచివాలం సిబ్బంది , ఎస్సీ కాలనీ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పెద్ద వెంకన్నపాలెంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర





**పొన్నలూరు అస్త్రం ప్రతినిధి:** మండలంలోని పేదవెం కన్నపాలెం గ్రామం లోరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన "స్వచ్చా ఆంధ్ర స్వర్ణద్రా కార్యక్రమంలో "భాగముగా ఎంపీడీఓ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. దీనికి గ్రామ ప్రజా ప్రతినిధులు పెద్దలు ఉపాధి హామీ కూలీలు సచివాలయం, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని ప్రతి కాలనీ కూడా "పచ్చదనం పరిశుభ్రత" లో భాగముగా ఉండాలని అంతేకాకుండా అందరితో ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## ఘనంగా పెద్దమ్మ బోనాలు

### ఉత్సాహంగా పాల్గొన్న ముదిరాజ్ కులస్తులు..

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి,15):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థులకు ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మతల్లి ఉత్సవాలలో భాగంగా గురువారం పోచమ్మ తల్లికి బోనాల పండగ నిర్వహించారు శుక్రవారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి ప్రతి ఇంటికో బోనం చొప్పున నెత్తిన పెట్టుకొని బైండ్ల పూజారుల డప్పు చప్పుల్ల తో విన్యాసాల మధ్య వివిధ వేషధారణల మధ్య డబ్బు చప్పులతో ఊరేగింపుగా బోనాలు తీసుకొని పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించారు. అనంతరం పెద్దమ్మ తల్లికి దీప దూప నైవేద్యలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎంపీటీసీ/జడ్పీటీసీ/వారీగా ఫైనల్ పోలింగ్ స్టేషన్ లిస్ట్

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 15):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేదీ: 15.02.2025 రోజున స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు యం.పి,టి.సి / జడ్పీ.టి.సి వారిగా ఫైనల్ పోలింగ్ స్టేషన్ లిస్టు పబ్లికేషన్ చేయడం జరిగింది. అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అతారిటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బీమా జయశీల, మం. ప్ర. ప. బోయినిపల్లి ఆధ్వర్యంలో చేయనైనది.

సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8





## భైరవకోనలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

**సిఎస్ పురం అస్త్రం ప్రతినిధి :** చంద్రశేఖరపురం : అస్త్రం న్యూస్ మండలంలోని భైరవ కోన లో శనివారం అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనిగిరి క్షేత్రాధికారి టీ.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమము లో ఆలయ ఈ.ఓ శ్యామ్ సుందర్, కనిగిరి ఎఫ్.ఆర్.ఓ టీ.ఉమ మహేశ్వరావ్, అలీమ్ ఎఫ్. ఎస్. ఓ, జే.వెంకటేశ్వర్లు ఎఫ్.ఏస్. ఓ, బీట్ ఆఫీసర్లు డి.బ్రహ్మం, సి హెచ్. మృదుల భారతి, ఏ. కె వి.కిషోర్, కేశవ అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## హామీ ఇచ్చిన అభివృద్ధి పనులు అమలు చేయాలి



**పొన్నలూరు అస్త్రం ప్రతినిధి:** ముల్లమూరివారి పాలెం లో ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ముండ్లమూరి వారి పాలెం గ్రామానికి పలు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ మేరకు గ్రామంలో పనులు వేగవంతం చేయాలని ముండ్లమూరి వారి పాలెం గ్రామస్తులు శనివారం హైదరాబాద్ లోని ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ను కలసి విన్నవించారు. గ్రామానికి చెందిన యువ నాయకులు నల్లూరి మాధవ ఆధ్వర్యంలో యువకులు శనివారం దామచర్ల సత్యను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై వివరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సత్య తెలిపిందన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణం, వ్యవసాయ సంబంధిత రోడ్లు త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులు దామచర్ల సత్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**ఒంగోలు అస్త్రం ప్రతినిధి:** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యము, తాత్సారము ఉండరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రకాశం భవనములో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్.ఆర్. గోపాలకృష్ణ పాల్గొని దివ్యాంగుల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 60 మంది దివ్యాంగులు వారి సమస్యలపై అర్జీలను సమర్పించినట్లు చెప్పారు. సత్వరమే ఈ అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# రోడ్డు భద్రత పద్ధతులు పాటించండి ప్రమాదాలను నివారించండి






### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

**ఒంగోలు అస్త్రం ప్రతినిధి :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో జరిగిన 'జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల" ముగింపు సభలో కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎక్కువ మంది నిర్లక్ష్యం, ఓవర్ కాన్ఫిడెన్స్ కారణంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా జిల్లా రహదారి భద్రతా కమిటి సమావేశం జరుగుతుందని, ఇందులో చర్చించిన అంశాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రజల్లో మార్పు రావాలన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని, ఆ ప్రాణం కూడా మన చేతుల్లోనే ఉందన్నారు. వాహనాలు నడిపి సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. త్వరగా వెళ్ళాలనే ఆలోచనలో ప్రయాణికులు, ఆదాయం చూసుకునే ఆటో డ్రైవర్లు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణ కమిషనర్ సుశీల, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే శాఖల అధికారులు పాల్గొన్నాడు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్, మేయర్ బహుమతులు అందజేశారు.

# బాల్య క్యాన్సర్ పై అవగాహన



**కనిగిరి అస్త్రం ప్రతినిధి :** బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వైద్య ఆరోగ్యశాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పురపాలక శాఖ పరిధిలోని టకారి పాలెం లో బాల్య క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మన దేశంలో పిల్లల్లో క్యాన్సర్స్ పెద్దవారితో పోలిస్తే ఐదు శాతం వరకూ ఉంటాయని ప్రతి సంవత్సరం దాదాపు 45 వేల మంది పిల్లలు క్యాన్సర్‌కు గురవుతున్నారని అన్నారు. ఆడుకునే పసిప్రాయం, అభం శుభం తెలియని అమాయకత్వం, క్యాన్సర్ అనే పదానికి అర్థమే తెలియని బాల్యం కానీ, ఇదేమీ క్యాన్సర్‌కు అడ్డుకాదని ముందుగా గుర్తించి చికిత్స చేయిస్తే క్యాన్సర్ బారి నుండి బాలలను కాపాడుకోవచ్చు అని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రియర్శా నందా మాట్లాడుతూ పెద్దవారిలో వచ్చే అన్ని క్యాన్సర్లు పిల్లల్లో వచ్చే ప్రమాదం ఉన్నా కొన్ని క్యాన్సర్స్ పిల్లల్లో ఎక్కువగా ఉంటాయని అవి రక్త సంబంధిత క్యాన్సర్ లుకేమియా, మెదడులో వచ్చే కణితులు బ్రెయిన్ ట్యూమర్, లింఫోమా, సాఫ్ట్ టిష్యూ సార్కోమా పిల్లల్లో క్యాన్సర్ ఎటువంటి లక్షణాలు కలిగించకుండానే సడన్‌గా జ్వరం వంటి లక్షణాలతో బయటపడవచ్చు. ఒకరిని లేదా ఇద్దరిని అపురూపంగా పెంచుకొనే తల్లిదండ్రులు పాపకో, బాబుకో క్యాన్సర్ అని తెలియగానే ఎంతో తల్లడిల్లి పోతారని తీవ్రమైన మానసిక కుంగుబాటుకు గురవుతారు కానీ, కొంత ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే పిల్లల్లో క్యాన్సర్లు చాలావరకూ పూర్తిగా నయం చేయదగినవే. మన ముందు కనిపించే చాలామంది సెలబ్రెటీలు, సినిమా తారలు చిన్నప్పుడు క్యాన్సర్‌కు గురయినా, ట్రీట్‌మెంట్ తీసుకొని అందరిలాగానే సాధారణ జీవితం గడుపుతూ వారు ఎంచుకున్న రంగంలో ముందుకు వెళ్తున్నారుని అవగాహన కలిగించారు. కార్యక్రమం లో ఎ ఎన్ ఎం లక్ష్మి, పారా లీగల్ వాలంటీర్లు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,దాసరి మురళి,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు,పట్టణ వాసులు పాల్గొన్నారు.



## వెంటనే ఉచితంగా ఈ- శ్రమకార్డు పొందండి

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రమాదబీమా 2లక్షలు వర్తిస్తుంది

### కేంద్ర ప్రభుత్వ రాయితీలు పొందవచ్చు

### కనిగిరి అసిస్టెంట్ లేబర్ అధికారి సుబ్బారాయుడు

**(కనిగిరి పిబ్రవరి 15 అస్త్రంన్యూస్):** ఈ శ్రమ కార్డు పొంది 2లక్షల రూపాయలు ఉచిత భీమాతోపాటు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే రాయతీలు పొందవచ్చు నని కనిగిరి అసిస్టెంట్ లేబర్ అధికారి యాదల సుబ్బారాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఈఎస్ఐ మరియు పియఫ్ లేనివారు,ఇన్కంటాక్స్ లేనివారు ఇందులో అర్హులు అని ఆయన తెలిపారు. ఇందులో అర్హులైన వారు ఉచితంగా కనిగిరి బొడ్డిచావిడి సెంటర్ నందు ఉన్న కార్మికకార్యాలయంలో వారి పేర్లను నమోదు చేసుకొని ఈ -శ్రమ కార్డును ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. సచివాలయం మరియు మీ కేంద్రాలలో కూడ నమోదుచేసుకోవచ్చునని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటె 9347946107 ను సంప్రదించాలని ఆయన తెలిపారు

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రభుత్వ బాధ్యత


## మంత్రి స్వామి కలెక్టర్ తమిమ్ అన్సారియా





కొండపి అస్త్రం న్యూస్ : గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని,జిల్లాలో 15 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని,చెత్తపై పన్ను వేసిన వైసీపీని ప్రజలు చెత్తలో కలిపారని,మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయంగా చీపురు పట్టి మంత్రి, కలెక్టర్ పరిసరాలు శుభ్రం చేశారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ....గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. చెత్త పై పన్ను వేసిన వైసిపిని ప్రజలు చెత్తలో కలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించిన నీటిని డ్రైనేజీలలోకి, రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు తవ్వుకొని వాటిలోకి మళ్ళిస్తే భూగర్భ నీటిమట్టం పెరుగుతుందని మంత్రి చెప్పారు. తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు రోగాలను నివారించవచ్చన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఇంకుడు గుంతలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ క్రమంలో మన జిల్లాలో కూడా సుమారు15 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. జార్లపాలెం గ్రామంలో 270 అడుగులలో నీరు అడగంటి పోయినందువల్ల 150 ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండటం ద్వారా మొత్తం ప్రకాశం జిల్లా కూడా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీనెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ఇంకుడు గుంటలు త్రవ్వే కార్యక్రామాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలలో కూడా చెత్తను సేకరించి చెత్తనుండి సంపద సృష్టించడం, చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లోఒంగోలు ఆర్ డి వో లక్ష్మి ప్రసన్న ఉపాధి హామీ పీడీ ఎమ్ఆర్వో ఎంపిడివో ఏపి వో ఏపిఎమ్ ఎమ్ఈవో సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలు అస్త్రం
ఆదివారం
16 -2-2025









# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

















### వృక్షార్చన పోస్టర్ విడుదల చేసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..



**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 15):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈ రోజు ఫిబ్రవరి 17వ తారీఖున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, పుట్టినరోజు సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వృక్షార్చన పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్..ఈ సందర్భంగా సుంక్ రవిశంకర్ మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ( హరిత సేన వృక్షార్చన ) కార్యక్రమంలో మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యుల తన జన్మదినం సందర్భంగా ఈ నెల 17వ తారీఖున ప్రతి గ్రామంలో మూడు మొక్కలు నాటలని పిలుపునిచ్చారు మన కేసిఆర్, హరిత హారంతో రాష్ట్రా మంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని ఎంతో కృషి చేశారని వారు తెలిపారు ఇప్పుడు కూడా వారి జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటలని నాటిన తేది : 17 - 2 - 2025 నా 9000365000 నంబర్ కు వాట్సాప్ ద్వారా పంపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ మండల కో ఆప్షన్ ఎండి అజ్జు,సోషల్ మీడియా కన్వీనర్ బత్తిని కమల్ గౌడ్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు గుంటి శంకర్,చిందం రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రమేష్, బోయిని రాజు,దాసరి సుధాకర్,ఎండి హైమద్ హుస్సేన్, కపు సంగం అధ్యక్షులు బుర్ర రాజు దూస మధు,గుర్రం జగన్ గౌడ్,ఎడపెల్లి శ్రీరాములు వసల శ్రీనివాస్,కట్ట లింగయ్య పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ బుర్ర పూర్ణ చందు. పాల్గొన్నారు.

## మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం

**బోయినిపల్లి(అస్త్రం న్యూస్, ఫిబ్రవరి, 15):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మానవాడ గ్రామంలో ఈ రోజు పిఏసిఎస్ డైరెక్టర్ పదవి కాలం ఆరు నెలలు పొడిగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, డైరెక్టర్లు ఆకుల రవి, ఐరెడ్డి రాజిరెడ్డి, రాజ్యలక్ష్మి, తోడేటి బాలయ్య, బ్యాంకు సిబ్బంది మండల్ ఎస్ఎస్విఎల్ అధ్యక్షుడు లాగల దేవయ్య,బత్తిని శేఖర్, పాల్గొనడం జరిగింది






## జాతీయ టిబి నిర్మూలన నిక్షయ్ శివిర్ కార్యక్రమం

**చొప్పదండి, అస్త్రం, ఫిబ్రవరి 15:** చొప్పదండి పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం రోజు మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు, మున్సిపల్ శానిటేషన్ కార్మికులకు జాతీయ టిబి నిర్మూలన నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా టిబి నిర్మూలన కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ టిబి యొక్క లక్షణాలను, సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియ చేశారు. టిబి సోకితే ఆలస్యం చేయకుండా వెంటనే చేసుకోవాలని లేదంటే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీ కీర్తన, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్, సిహెచ్ఓ వెంకటస్వామి, మెప్మా ఎడిఎంసి మల్లీశ్వరి, ఎఎన్ఎం విజయ లక్ష్మి, మెప్మ ఆర్పీ లు, అశ లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు అయినా స్పందించని అధికారులు?





ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు????

చోద్యం చూస్తున్న అధికారులు???

పంచాయతీ కేంద్రంలోనే అక్రమ నిర్మాణాలు???

అయినా స్పందించని పంచాయతీ అధికారులు???

ప్రభుత్వ స్థలం అంటున్న కార్యదర్శి!!!?

చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు ఎందుకో!??

ఫిర్యాదు చేస్తున్న స్పందించడం లేదు మాజీ సర్పంచ్ సింగంపల్లి!



చీడికాడ అస్త్రం ప్రతినిధి : ఆక్రమణకు కాదేది కనర్హంఅన్న చందంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి దౌర్జన్యంగా నిర్మాణాలు చేస్తున్న అధికారులు స్పందించకపోవడం విచారకరం. ఎక్కడో మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు అనుకుంటే పొరపాటే. అనకాపల్లి జిల్లా కేంద్రానికి సుమారు 43 కిలోమీటర్ల దూరంలో గల గ్రామంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింగంపల్లి అప్పారావు ఆవేదన వ్యక్తపరిచారు. ఇదే గ్రామంలో పంచాయతీ స్థలాన్ని ఆక్రమించి దుకాణాల నిర్మిస్తే గతంలో ఫిర్యాదు చేయగా ప్రభుత్వ ఆదేశాలతో తొలగించారని, అనంతరం గత వైసిపి ప్రభుత్వ హయాంలో అవే దుకాణాలను మరలా పునర్నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్న సంబంధిత పంచాయతీ అధికారి చూసి చూడనట్లు వ్యవహరించారే కానీ చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. చీడికాడ మండలంలోని కోణం పంచాయతీ కేంద్రంలో సర్వేనెంబర్ 148/1లో1.50 విస్తీర్ణంలో ప్రభుత్వ స్థలం ఉంది రెవెన్యూ రికార్డుల పరంగా ఈ స్థలం ప్రోహిబిషన్ లిస్ట్ లో ఉంది. ఇదే కాకుండా సంతబైలు సర్వేనెంబర్ 154 లో 1.12 ఎకరాల స్థలంలో సంతకోన సాగుతుంది. అయితే ఇటీవల కాలంలో సర్వే నంబర్ 148/1లో గల భూమిలో ఇటీవల కాలంలో అక్రమ నిర్మాణాలు అధికంగా జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ అప్పారావు తెలిపారు. ఇదే కాకుండా ప్రభుత్వ స్థలంలో ఉన్న గడ్డలు కాలువలు సైతం ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని, సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. భవనాల నిర్మించాలంటే పంచాయతీ అనుమతులు బిల్డింగ్ అప్రూవల్ కన్వర్షన్ రిజిస్ట్రేషన్లు లేకుండానే నిర్మాణాలు జరుగుతున్న సంబంధిత పంచాయతీ రెవెన్యూ అధికారులు స్పందించడం లేదన్నారు. దీంతో సంతబైలు ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురై కుచించుకుపోతుందని దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదన్నారు. గ్రామంలో ఇటీవల కాలంలో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మిస్తున్నారని అదే కాకుండా ఇల్లు దుకాణాలు నిర్మిస్తున్నారని ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తూ పంచాయతీ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పలు అనుమానాలు వెన్ను వెతుతున్నాయన్నారు. ఇదే విషయమై రెవెన్యూ పంచాయతీ ఎంపీడీవో కార్యాలయ అధికారులను అడగ్గా వాటికి ఎటువంటి అనుమతులు లేవని ప్రభుత్వ స్థలాల్లో పంచాయతీ స్థలలో అబ్జర్వ్ చేయరాదని చెబుతున్నారే కానీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే ఇదే సమస్యపై జిల్లా అధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రికి సైతం ఫిర్యాదు చేయడానికి వెనకాడబోమని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పేరా బత్తుల గెలుపుకు కృషి చేయండి

### గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన జీసీసీ చైర్మన్ కిడారి

**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ కేంద్రం లో శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి అధ్యక్షతన జరిగిన ఎన్నికల సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గొదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి అభ్యర్థి పేరాబత్తుల. రాజశేఖరం గెలుపు కు కృషి చేయాలనీ కష్ట పడిన ప్రతి ఒక్క కార్యకర్త కు గుర్తింపు ప్రతిఫలం లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుద్యోగులు ఉపాధి ఉద్యోగుల అవకాశాలు కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని ప్రజా సమస్యలు పరిష్కరించే సత్తా కూటమి ప్రభుత్వానికే ఉందని అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు మేధావులు గెలిపించాలని నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం విజన్ ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావూస్ వెళ్లి కంపెనీలతో మాట్లాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారన్నారు ఉద్యోగస్తుల సమస్యలు రైతులు నిరుద్యోగుల పరిష్కారం కావడానికి కూటమి ప్రభుత్వం పై నమ్మకం ఉంచి కూటమి అభ్యర్థి అయిన పెరబత్తుల రాజశేఖర్%శీ% ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ తో పాటు నియోజకవర్గ శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి, మాజీ శాసన సభ్యులు వంతల రాజ్యలక్ష్మి మాజీ శాసన సభ్యులు చిన్నం బాబు రమేష్ మాజీ శాసన సభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు నియోజక వర్గ పరిశీలకు చెల్లబోయిన





శ్రీనివాసరావు ఏంఎల్సి ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ భాస్కర్ 11 మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు క్లస్టర్ ఇంచార్జ్ లు యూనిట్ ఇంచార్జి లు బూత్ ఇంచార్జి లు నాయకులు పాల్గొన్నారు.

## పెద్దపాడులో సిసి రోడ్డు డ్రైనేజీ మంజూరు చేయాలి

### మండల జనసేన అధ్యక్షుడు దనేశ్వరావు

**డుంబ్రిగూడ అస్త్రం ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా :** డుంబ్రిగుడ మండలం గ్రామపంచాయితీ కొర్ర మారుమూల పెద్దపాడులో శనివారం జనసేన మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో వీధులన్ని శుభ్రం చేసే (స్వచ్ఛ )కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సి సి (వీధి )రోడ్లు డ్రైనేజి లేక వీధి కొళాయిలో వాడిన నీరు నిలువ ఉండటం వల్ల అందులో దోమలు ఈగలు చేరి గిరిజనులు తినే ఆహారం లో వాలటం తో ఆ ఆహారం తిని అనారోగ్యానికి గురౌతున్నారని అధికారులు స్పందించి గ్రామంలో డ్రైనేజీలు రోడ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటుగా డుంబ్రిగుడ జనసేన మండల అధ్యక్షుడు రోడ్లు డ్రైనేజీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులు వెనుకబడిన పిటిజీ తెగకు చెందిన గ్రామంలో వీధి రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యల కోసం అధికారులకు ఎన్నోసార్లు విన్నవించుకున్న స్పందన కనబడలేదని. వర్షాలు పడినప్పుడు ఊరంతా బురద మయం అవుతుందని, ప్రజలు తిరగటానికి వాహనాలు నడుపుటకు అనువుగా ఉండకపోవటం వల్ల గిరిజన పిటిజీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు సీదేరి, దనేశ్వరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృధికి కట్టుబడి ఉన్నామన్న అధికారులు పెద్దపాడు లో సిసి రోడ్డు డ్రైనేజీ మంజులు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.






## విజయ దుర్గ యూత్ మహా కుంభమేళా

**విజయనగరం అస్త్రం ప్రతినిధి :** 144 సంవత్సరాల ప్రయాగ్రాజ్ త్రివేణి సంగం మహా కుంభమేళాలో విజయ దుర్గ యూత్ సొసైటీ సభ్యులు శ్రీ పైడితల్లమ్మ చిత్రపటం, విజయ దుర్గ యూత్ సొసైటీ ప్రెసిడెంట్ కేశపట్నం చంద్రిక తండ్రి స్వర్గీయులు దుర్గారావు చిత్రపటంతో పుణ్యస్నానం ఆచరించారు. ఈ సందర్భంగా చంద్రిక మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాలో పుణ్య స్నానం ఆచరించడం పూర్వజన్మ పుణ్యఫలమని తెలిపారు కుటుంబ సభ్యులతో పుణ్యస్నానం ఆచరించడం చాలా ఆనందంగా ఉందని, శివయ్య ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశపట్నం జయలక్ష్మి,ప్రశాంత్, కోనేటి రాము వహీధ శ్రీ, పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** చాగల్లు మండలం చిక్కాల గ్రామం లో చెరువుగట్టు వద్ద 18 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానిక చాగల్లు మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి కూటమి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిక్షణతో అంగన్ వాడీ కేంద్రాలు బలోపేతం



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి :** అంగన్వాడి కేంద్రాలు మరింత బలోపేతం అయ్యేందుకు పోషన్ బీ పడాయి బీ శిక్షణ కార్యక్రమం దోహదపడుతుందని కొవ్వూరు సిడిపిఓ మమ్మీ తెలియజేశారు. శిక్షణ కార్యక్రమం భాగంగా మూడవ రోజు కొవ్వూరు రూరల్ మండల సిబ్బందితో కొవ్వూరు లో సంస్కృతి పాఠశాలలో శిక్షణ కార్యక్రమం జరిగింది. సిడిపిఓ మమ్మీ అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు తెలియజేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఆమె మాట్లాడుతూ పోషక ఆహారం తీసుకోవడం వాళ్ళ లాభాలు ఆట పాటలతో అంగన్వాడి కేంద్రాలను ఏ విధంగా నిర్వహించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 63 మంది సిబ్బంది. సూపర్వైజర్లు కే వెంకట పద్మిని, జి ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిని గెలిపించండి



**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** కొవ్వూరు నియోజకవర్గం పట్టుభద్రుల కూటమిఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చాగల్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి అధ్యక్షతన శనివారం చాగల్లు మండలం చాగల్లు, ఉనగట్ల, బ్రాహ్మణగూడెం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉద్యోగస్తులను కూటమి నాయకులు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు కూటమి అభ్యర్థికి వేయాలని ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిశీలకులు కోట్న బాలాజీ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకు గొర్రెలశ్రీధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిపట్ల సురేష్ ఓటర్లనుకోరారు. ఈ కార్యక్రమంలోఉనగట్ల తెలుగుదేశం నాయకులు బోల్లిన శివ నాగేంద్ర,బ్రహ్మణగూడెం తెలుగుదేశం నాయకులు ప్రత్తిపాటి సుబ్బారావు,మరియు చాగల్లు నాయకులు దొంగా రామకృష్ణ , తాళ్లూరి ప్రసాద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పాఠశాల,అంగన్వాడిలలో త్రాగునీటి శుభ్రతపై చర్యలు

- నీటి సరఫరా ట్యాంకులను క్లోరినేషన్ చేయాలి
- ఎంపీడీవో ఏవివి కుమార్

**అనంతగిరి,అస్త్రం ప్రతినిధి :** అనంతగిరి మండలంలో గల అన్ని గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ,ఆశ్రమ వసతి గృహాలలో, ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో యున్నా త్రాగునీటి సరఫరా ట్యాంకులను సంబంధిత గ్రామ సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంల సమక్షంలో క్లోరినేషన్ ట్యాంక్ శుభ్రత ఏ విధంగా చేయాలనే విషయంపై ప్రయోగపూర్వకంగా సంబంధిత పాఠశాలల అంగన్వాడి కేంద్రాల సిబ్బందికి ఎంపీడీవో కుమార్ శనివారం వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి త్రాగునీరు సరపర ట్యాంకులను శుభ్రం చేయాలని అదేవిధంగా క్లోరినేషన్లు మాత్రం ప్రతిరోజు వేసి క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే త్రాగుటకు వినియోగించాలని సూచించారు. కలుషితమైన త్రాగునీరు ద్వారా సంక్రమించే వ్యాధుల బారి నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమెల రూతు,మండల విద్యాధికారి శ్రీ.బాలాజీ అనంతగిరి మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజనబాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు విమల కుమారి,పంచాయతీ కార్యదర్శి సిహెచ్ దేవా, సచివాలయం అసిస్టెంట్ సంధ్య భారతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరాపల్లిలో విస్తృతంగా క్యాన్సర్ పై అవగాహన



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** దేవరాపల్లి మండలంలో వైద్య సిబ్బంది విస్తృతంగాక్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాలుచేపట్టారు. సచివాలయం మహిళ పోలీస్ ఎస్.కె.మీరభిఆధ్వర్యంలో శనివారం దేవరాపల్లి ఎస్సీ కాలనీ వద్దమహిళలను సమావేశ పరిచారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము, నోటి క్యాన్సర్ లక్షణాలు, నివారణసూచనలు, వ్యక్తి గత పరిశుభ్రతపైఅవగాహన చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది జె.లీల, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రసూతి కేంద్రమా? పోస్టుమెట్రిక్ వసతి గృహమా??

### బిడ్డకు జన్మనిచ్చిన మైనర్ బాలిక!!!???

### గత సంవత్సరం ఇదే తీరు!!!?

### వార్డెన్ పై చర్యలు తీసుకొని అధికారులు!!?



**హుకుంపేట,అస్త్రం ప్రతినిధి :** అల్లూరి జిల్లా గిరిజన మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి సొంటేన హైమావతి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుకుంపేట మండలం, బూర్జ పంచాయతీ,కొండయ్యపాడు గ్రామానికి చెందిన ఒక గిరిజన మైనర్ బాలిక విశాఖపట్నం కెజిహెచ్ ఆస్పత్రిలో ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ బాలిక హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పోస్టుమేట్రిక్ వసతి గృహం ఉంటూ జూనియర్ కాలేజీలో చదువుతుండేది, నేడు ఈ ఘటనపై ఆశ్రమ వార్డెన్ ను వివరణ అడగగా ఆ అమ్మాయి ఫీజు కట్టలేదు హాస్టల్లో నెలరోజులు మాత్రమే ఉందని సమాధానం చెబుతుంది. అయితే ఆ బాలిక పేరు హాస్టల్ నుండి తీసివేసేసారు అనే విషయం స్పష్టంగా చెప్పటం లేదు, అయితే దీని వెనక ఏదో నిజం దాగి ఉందనే అనుమానాలు రేకెత్తుతున్నాయని ఆమె అన్నారు. అనుమానం రేకెత్తేందుకు గల కారణం ఏమిటంటే గత సంవత్సరం ఇదే సమయంలో ఈ హాస్టల్లో ఉండే అమ్మాయి బిడ్డకు జన్మనివ్వడమే, ఆనాడు హాస్టల్లో ఉన్న అమ్మాయి గర్భం దాల్చి ఏకంగా బిడ్డకు జన్మనిచ్చినప్పుడు కూడా అధికారులు వార్డెన్ పై చర్యలు తీసుకోలేదంటే అధికారుల అమ్ము డుపోయారా అని ప్రశ్నించింది. ఈ వార్డెన్ నాకు నెల అయితే జీతం వస్తుందనే తాపత్రయం తప్ప ఇక్కడ ఉంటున్న బాలికల బాగోగులు పై దృష్టి పెట్టదనే విషయం అందరికీ తెలిసిందే నని తక్షణమే వార్డెన్ ని సస్పెండ్ చేసి సంబంధిత అధికారులు ఆమెపై చర్యలు తీసుకోవాలని లేకుంటే గత సంవత్సరం జరిగిన సంఘటన ఈ హాస్టల్ తీరుపై పూర్తిసాక్ష్యాధారాలతో నేరుగా జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరుగుతుందని హెమవతి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# దేశ ప్రజలకు రాజ్యాంగంతోనే రక్షణ

### ఐడిజేఎన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం పై సదస్సు





**విశాఖపట్నం, అస్త్రం ప్రతినిధి :** దేశ ప్రజల హక్కులను రక్షించే పాత్రను భారత రాజ్యాంగం పోషిస్తుందని అది ప్రజల జీవన విధానంలో భాగమని మాజీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డా.కె.రాజ శిఖామణి స్పష్టం చేశారు. నగరంలోని బుల్లయ్య కాలేజీ రామా టాకీస్ రోడ్ లోని అంబేద్కర్ భవన్ లో శనివారం ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టుల నెట్వర్క్ (ఐడిజెఎన్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం– ఆవశ్యకత –పరిరక్షణ అంశంపై సదస్సును నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం ప్రాతిపదికపై దేశ ప్రజలకు గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు దక్కిందన్నారు.కుల,మత, లింగ, ప్రాంతీయ సాంస్కృతిక అసమానతలను రాజ్యాంగ రూపుమాపిందని పేర్కొన్నారు.రాజ్యాంగ విలువలను కాపాడటానికి మీడియా ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా మహిళలకు అన్ని హక్కులు కల్పించడం ద్వారా వారు అన్ని రంగాలలో ఎదిగాన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ లా కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోట పల్లవి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం పిల్లర్ లాంటిదన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినంత మాత్రాన అది రాజ్యాంగ ఉల్లాంఘన క్రిందకు రాదన్నారు.భారత రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం చట్టసభలు,కోర్టులతో సహా ఎవరికీ లేదని చెప్పారు.రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు,ఇతర ఇతర హక్కులు ప్రజలకు ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని వాటిని పూర్తి స్థాయిలో అమలు చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్ర పతి అవార్డు గ్రహీత ఇ. పి. ఎస్. అధ్యాపకురాలు ఇ. పి. ఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలన్నీ రాజ్యాంగ ప్రవేశికలో ఉన్నాయని ప్రతి పాఠశాలలో ఆ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని చెప్పాలన్నారు. బోధించు,సమీకరించి,పోరాడు నినాదాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు అందించారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ విజ్ఞానానికి గుర్తుగా గౌరవించడం మనకు గర్వకారణం అన్నారు. ఐడీజేఎన్ రాష్ట్ర అధ్యక్షుడు తంగేటి నానాజీ (నాని )మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కుల వివక్ష కలిగిన 14 దేశాల్లో కుల నిర్మూలనా అవగాహనతో పనిచేయడానికి జర్నలిస్టులతో ఐడిజెఎన్ ఏర్పడిందని తెలిపారు. జర్నలిస్టులో వృత్తిపరమైన అభివృద్ధి, ఆర్థిక స్థాయి పెంపుదల సాధించడంతోపాటు దళిత, బహుజన సామాజిక వర్గాలకు వృత్తిపరంగా సహకారం అందించడానికి సమస్త పని చేస్తుందని పేర్కొన్నారు.న్యూరో సైకియాట్రిస్ట్ డా. బి.రమేష్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అంబేద్కర్ పాత్ర మహోన్నతమైందని ఆయన అందరివాడు అని కొనియాడారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు మాట్లాడుతూ ప్రభుత్వం పరిశ్రమలు, సంస్థలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెబితే దానికి వ్యతిరేకంగా నేడు ప్రైవేటీ కరణం కొనసాగుతుందని ఇది రిజర్వేషన్లను పరోక్షంగా తొలగించతామేనాన్నారు. రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారం అని దళిత బహుజనలంతా ఆ దిశగా పయనించాలని కోరారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. లోదర్ బాబు మాట్లాడుతూ అసమానతలు కలిగిన భారత దేశంలో అందరికీ సమాన అవకాశాలు, రిజర్వేషన్లు రాజ్యాంగం ద్వారా పొందామన్నారు.అన్ని రంగాల్లో ఇంత అభివృద్ధి సాధించిందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే దానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మనభూమి దినపత్రిక ప్రచురించిన అంబేద్కర్ –పూలే క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అతిథులకు అంబేద్కర్ చిత్రపటాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐడిజెఎన్ ప్రతినిధులు పి.సత్యనారాయణ, కె.చంద్రమోహన్, సైమన్, మధు, మురళి, వరద, శేషు, కోన ప్రకాష్, జాన్ వరబాబు, కాటపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై రాష్ట్రపతికి ఫిర్యాదు

### గిరిజన సంపద దోపిడి, చట్టాల ఉల్లంఘన పై సమగ్ర విచారణకు రాష్ట్రపతి ఆదేశం.. రాష్ట్ర ప్రభుత్వానికి అందిన ఉత్తర్వులు

### సుమోటో గా విచారణ చేయాలని డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్,ఏపీ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకయుక్త ఆదేశాలు జారీ

**అరకు వేలి, అస్త్రం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ఐదోవ షెడ్యూల్ అరకు పాడేరు ఆదివాసి ప్రాంతంలో కొంతమంది గిరిజనేతరులు అమాయక గిరిజనులను అడ్డం పెట్టుకొని ఎన్నో ఏళ్లుగా చేస్తున్న వేల లక్షల కోట్ల రూపాయల గిరిజన సంపద దోపిడిపై అలాగే వారి ద్వారా జరుగుతున్న గిరిజన హక్కులు చట్టాల ఉల్లంఘన పై ఇండియన్ యూత్ కాంగ్రెస్ అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మొస్య ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి, ఆంధ్రప్రదేశ్ లోకయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మొస్య ప్రేమ్ కుమార్ మీడియాతోమాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఐదోవ షెడ్యూల్ అరకు పాడేరు ఆదివాసి ప్రాంతంలో కొంతమంది గిరిజనేతరులు అమాయక గిరిజనులను అడ్డం పెట్టుకొని ఎన్నో ఏళ్లుగా చేస్తున్న వేల లక్షల కోట్ల రూపాయల గిరిజన సంపద దోపిడికపై అలాగే వారి ద్వారా జరుగుతున్న గిరిజన హక్కులు చట్టాల ఉల్లంఘన పై భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము, ఆంధ్రప్రదేశ్ లోకయుక్త వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని దానికి స్పందించిన రాష్ట్రపతి ఈ ఫిర్యాదు పై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారని అలాగే ఆంధ్రప్రదేశ్ లోకయుక్త పారదర్శకమైన విచారణ చేసి గిరిజనులకు న్యాయం చేయాలని ఏపీ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ ఆదేశం ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారని ఆయన తెలిపారు. కావున ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల పట్ల చిత్తశుద్ధితో పారదర్శకమైన సమగ్ర విచారణ చేసి ఆదివాసి ప్రాంతంలో జరుగుతున్న వేల కోట్ల రూపాయల గిరిజన సంపద దోపిడిని అరికట్టాలని గిరిజనేతరుల ద్వారా జరుగుతున్న గిరిజన హక్కులు చట్టాల ఉల్లంఘనను ఆపాలని గిరిజన ప్రాంతంలో ఎంతోమంది అమాయక గిరిజనుల కష్టానికి ఫలితం ఇవ్వకుండా చేస్తున్న శ్రమ దోపిడీని ఆపాలని ఆయన కోరారు ఈ ఫిర్యాదు పై స్పందించిన రాష్ట్రపతికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఈ




కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ ఆనాడు ఆదివాసులకు 1/70 చట్టం అనేక హక్కులు చట్టాలు కాంగ్రెస్ పార్టీ కల్పించింది నేడు ప్రభుత్వ అధికారులు ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయకుండా తుంగల్లో తొక్కుతున్నరన్నారు, ఇది చాలా దుర్మార్గమని రాబోయే రోజుల్లో ఆదివాసుల కోసం హక్కులు చట్టాల కోసం భారీగా పోరాటం చేసి సాధించడం కోసం ముందడుగు కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆదివాసులకు కాంగ్రెస్ పార్టీ భరోసా ఇస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ తెల్లగంజి సోమేశ్వరం, ఆదివాసి జిల్లా చైర్మన్ సమరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 75 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**రోలుగుంట అస్త్రం ప్రతినిధి :** కొంతలం వడ్డిప జీడీ తోటల మధ్య మార్గంలో 75 కిలోల గంజాయి దాచి ఉంచినట్లు ముందస్తు సమాచారం రావడంతో ఎస్సై రామకృష్ణారావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఎస్ ఐ మాట్లాడుతూ రోలుగుంట మండలం లువ్వాసింగ్ గ్రామానికి చెందిన కొర్ర నవీన్ నుండి ఒరిస్సా రాష్ట్రం మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ మండలం పూర్ణ టిక్ పొదూర్ గ్రామానికి చెందిన ఖిలా సోమనాథ్ నుండి సదురు గంజాయి కొనుగోలు చేసి తిరుపతి పట్టణంలో కొనుగోలుదారులకు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.వారి వద్ద నుండి 75 కేజీల గంజాయి రెండు మొబైల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం (హీరో కంపెనీ ఓడి 3 డి ఈ7885)ను పోలీసు వారు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీన పరుచుకున్న 75 కిలోల గంజాయి విలువ సుమారు 3.75 లక్షలు ఉంటుందని తెలిపారు.అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తులను నర్సీపట్నం జే ఎఫ్ సి ఎం కోర్టు ముందు హాజరు పరిచారు.ఇద్దరు వ్యక్తులకు 14 రోజులు రిమాండ్ కు తరలించారు.తిరుపతికి చెందిన ఒక వ్యక్తి పరారిలో ఉన్నారని వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు పంపబడునాని కొత్తకోట సి ఐ తెలియజేశారు.

## రావణపల్లిలో శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవం



**రోలుగుంట అస్త్రం ప్రతినిధి :** శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా రావణపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ జాతర మహోత్సవం హిందూ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం డప్పుల కోలాటలు,చీర సారెల పెట్టి బేండు మేళంతో ఘనంగా ఊరేగింపు చేసి రావణాపల్లి రిజర్వాయిర్లో గ్రామస్తులు నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ,చోద్యం %వఇ% పి ఏ సి ఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు,కొల్లు చిన తాతలు,కొల్లు రామునాయుడు,కొల్లు రాము,కొల్లు గంగునాయుడు,కొల్లు అప్పలనాయుడు, మడగల పైడియ్య, పట్నాల ఎరకయ్య,కొల్లు బైరాగి,కొల్లు లోవరాజు, కొల్లు నర్సింగరావు,కొల్లు రాజునాయుడు,ఇసంశెట్టి రాజుబాబు,కొల్లు సాయికుమార్,మురుకుట్టి అప్పన్నబాబు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజల అస్త్రం
విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం
16 -2-2025





## ఎస్పీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్

**అనకాపల్లి, అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, నేడు అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యత అన్నారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుందని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్‌ల వినియోగానికి అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ పాటు ఎస్.బి డీఎస్పీ శ్రీ బి.అప్పారావు, ఏ.ఓ రామ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ టీ.లక్ష్మి, ఎస్సైలు సురేష్ బాబు, వెంకన్న, కామేశ్వరరావు తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత
### ఎక్సైజ్ సీఐ సిహెచ్ వివిఎస్ ప్రసాద్



మాడుగుల అస్త్రం ప్రతినిధి : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని మాడుగుల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వివిఎస్ ప్రసాద్ అన్నారు. అనకాపల్లి జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం వి. మాడుగుల ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించినట్టు ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ సి హెచ్ వి ఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ ఎం శ్రీనివాస రెడ్డీ సిబ్బంది ఎమ్ గురు నాయుడు, కే. అప్పలనారాయణ ఈ హెచ్ ఎస్ సి ఎస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి సమ్మర్ క్రాస్

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి:** మండల ప్రజా పరిషత్ ముంచిగ్ పుట్ మండల పరిధిలో గ్రామాల లోమంచి నీటి త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా నివారించుటకు మండల పరిధిలోగల మంచినీటి బోర్లు అన్ని సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం క్రింద స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని తాగునీటి సరఫరా విభాగం అధికారులు తెలిపారు. ఈ సమ్మర్ క్రాస్ ప్రోగ్రాంలో మండల పరిధిలో గల మంచినీరు బోర్లు మరమ్మత్తులు చేపట్టుట మరియు మంచినీరుల బోర్ల పనితీరుపై ఈ స్పెషల్ ప్రోగ్రాం లో ప్రత్యేకంగా చేపట్టారు ఈ ప్రోగ్రాంను సద్వినియోగ చేసుకోవాల్సిందిగా వి సూర్యనారాయణ మూర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారి , వి చిన్నాన్న విస్తరణాధికారి రాజేష్ మండల ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో గల మంచినీరు సమస్యలు ఎటువంటివి తలెత్తకుండా ముందు జాగ్రత్తగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో ఎం ఎస్ సి సత్య రంజన్ పంచాయతీ కార్యదర్శులు డి ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి బోర్ మెకానిక్ వి రాజేంద్ర పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం





### పంచాయితీ కార్యదర్శి సన్యాసి రావు

**చీడికాడ అస్త్రం ప్రతినిధి :** పరిసరాల పరిశుభ్రత తోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు గణేష్, ఆర్డబ్ల్యూఎస్ శాఖ సిబ్బంది సత్యనారాయణ, రవి, ఎన్ఆర్ఈజీఎస్, క్షేత్ర సహాయకులు వంటాకు గోవింద్, మహిళా పోలీస్, మత్స్యశాఖ సహాయకులు, వెల్ఫేర్ అసిస్టెంట్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొని చెత్తాచెదారం ఏరీ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చీడికాడ పురవీధుల్లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. కందివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చీడికాడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖండివరం లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాన్ కార్యాక్రమ%శీ% లో భాగంగా పరిసరాల పరిశుభ్రత ,స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పేసా శిక్షణ తరగతులకు హాజరైన మెంబర్లు, సర్పంచులు

**కొయ్యురు అస్త్రం ప్రతినిధి :** కొయ్యూరు మండలంలో నేడు షెడ్యూల్ ప్రకారంగా జరగబోవు పిసా శిక్షణ తరగతుల్లో భాగంగా రెండు బ్యాచ్లకు గాను 227 మందికీ గాను గ్రామపంచాయతీ సర్పంచ్లు వార్డు మెంబర్లు 112 మంది ఎంపీటీసీ, జడ్పిటిసి, పిసా వైస్ ప్రెసిడెంట్ సెక్రటేర్లు 103 హాజరయ్యారు. ముందుగా జడ్పిటిసి నూకరాజు కొయ్యూరు మండల పరిధిలో స్థానిక సంస్థల నేతలు స్థానిక అధికారులు పీసా చట్టం పై శ్రద్ధ వహించాలని సూచించారు, అనంతరం ఈ శిక్షణ తరగతులు గిరిజన ప్రాంతం వారందరూ సక్రమంగా వినియోగించుకోవాలని, ఈ పిసా చట్టాలు విధి విధానాలను అనుసరించి పాటించాలని తెలిపారు, అనంతరం ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ కొయ్యూరు మండలంలో పిసా శిక్షణ తరగతులకు షెడ్యూల్ ప్రకారంగా అందరూ విధిగా హాజరవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.

## ఉపాధ్యాయ క్లస్టర్ సమావేశాన్ని సందర్శించిన సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి

**అనంతగిరి, అస్త్రం ప్రతినిధి:** అనంతగిరి మండలంలో గల చిలకలగెడ్డ,శివలింగపురం క్లస్టర్ కాంప్లెక్స్ ను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎపిసి, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి స్వామి నాయుడు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కాంప్లెక్స్ కు హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూవిద్యార్థులు మూడు, నాలుగు క్రింద స్థాయి గ్రేడ్లు ఉండకుండా ప్రతి ఒక్కరూ ప్రథమ ద్వితీయ స్థాయి ఒకటి, రెండు గ్రేడ్ లో ఉండేటట్లు ఉపాధ్యాయులు కృషి చెయ్యాలన్నారు. క్లస్టర్ మీటింగ్ లో చర్చించిన ప్రతి అంశాలను కచ్చితంగా పాఠశాలలో వాటిని అమల్లోకి తీసుకొని ఆచరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి చిలకలగెడ్డపాఠశాలప్రధానోపాధ్యాయులు సైమన్,అన్ని యాజమాన్యల పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి, బి.గణేష్ బాబు, రామకృష్ణ హాజరయ్యారు.





## ప్రధానోపాధ్యాయుడు బాధ్యతగా విధిగా నిర్వహించండి

**ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి :** నిన్న జరిగినకలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రతి స్కూల్ నైట్ హాల్ట్ టీచర్స్ ఉండాలి అలాగే ఎవరైతే డిప్యూటీ వార్డెన్స్ మరియు హెచ్ డబ్ల్యు ఓ వున్నారో రాత్రి పూట స్కూల్ లోనే స్టే చేయాలి, అలా లేని పక్షము లో ఇంట్రస్ట్ గా చేసే టీచర్స్ కి వార్డెన్స్ గా మార్చమని చెప్పడం జరిగిందన్నారు. శనివారం చింతపల్లి మండలం లో ఒక డిప్యూటీ వార్డెన్ నైట్ స్కూల్ ఉండలేదని వెంటనే సస్పెండ్ చెయ్యమని కలెక్టర్ డి డి కి ఆదేశలు ఇవ్వడం జరిగిందని అంతే కాకుండా ప్రతి స్కూల్ నుండి నైట్ 11,12మధ్యలో జిపిఎస్ యాప్ ద్వారా ఒక ఫొటో మరియు ఉదయం 5 కి డిప్యూటీ వార్డెన్స్, టీచర్స్ స్టే చేసినట్టుగా డైరెక్ట్ గా కలెక్టర్ వున్నా గ్రూప్ లో అప్లోడ్ చేయాలన్నారు. పూర్తిగా కలెక్టర్ కార్యాలయం నుండి మానిటర్ చేయబడుతుందని హెడ్ మాస్టర్స్ అందరూ గ్రూప్స్ లో రాత్రి చదువు సమయం ఫొటోస్ అలాగే నైట్ హాల్ట్ స్టే చేసిన టీచర్స్ వార్డెన్స్ ఫొటోస్ గ్రూప్స్ లో షేర్ చేయాలన్నారు.


**అర్ధరాత్రి ఫోటో తీయమనడం భావ్యం కాదు: యుటిఎఫ్ జిల్లాఅధ్యక్షులు వి. మహేష్**

ఇటీవల జరిగినటువంటి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ వార్డెన్స్ నైట్ హాల్ట్ ఉండే ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు రాత్రి 11- 12 గంటల మధ్య స్టే చేసినట్లు జిపిఎస్ యాప్ ద్వారా ఒక ఫోటో ఉదయం 5 గంటలకి ఫోటోలు తీసి పపించమనడం ఉపాధ్యాయుల జాబ్ చార్టు మినహాయించి ఇతర పనులతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం తగదన్నారు. చదువు సమయం వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం హర్షణీయమే. కానీ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అర్ధ రాత్రులు ఫోటోలు తీసి పంపించాలని ఆదేశించడం సరియైనది కాదని అల్లూరి సీతారామరాజు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి మహేశ్వరరావు ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు యమ్. ధర్మారావు, పి. దేముడు పాల్గొన్నారు.




## రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న ప్రతి రైతు ఆయా రైతు సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఐడి నెంబర్ పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహన్ రావు తెలిపారు. శనివారం మండలంలోని కొత్తపెంట, దేవరాపల్లి గ్రామాల్లో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మతో కలిసి రైతు సేవా కేంద్రాల్లో రైతులు రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేసుకుంటున్నారో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తీసుకొన్న నిర్ణయం మేరకు మండలంలో రైతులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరికీ ఒక ఐడి నెంబర్ ( ఆధార్ కార్డు మాదిరి ) ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలా ఒక రైతు తనకు ఒక ఐడి నెంబర్ రావాలంటే ముందుగా రైతు సేవా కేంద్రంలో తన ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం వన్ బి జిరాక్స్, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబర్ పట్టుకొని వెళ్లాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయడానికి 6 నుంచి 8 నిమిషాల సమయం పడుతుందని, ఇలా రిజిస్ట్రేషన్ చేస్తున్నప్పుడు రైతు ఫోన్ కి ఆడి నుంచి ఎనిమిది నిమిషాల మధ్య వ్యవధిలో మూడు ఓటీపీలు వస్తాయని, అందువల్ల ఆధార్ కి లింక్ అయినా ఫోన్ నెంబర్ తీసుకువెళ్లాలని సూచించారు. ఇలా వచ్చిన ఐడి నెంబర్ కలిగి ఉన్న రైతులకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ రాయితీలు, పంట బీమా, పంట నమోదు ప్రక్రియ, బ్యాంకుల్లో లోన్లు, పంట నష్టాలు, యంత్ర సేవా పరికరాలు, పైపులు, స్ప్రింకర్లు, ఇలా అనేక ప్రభుత్వ పథకాలు రైతుకు కేటాయించిన ఐడి నెంబర్లతో ముడిపడి ఉన్న బ్యాంక్ అకౌంట్ లోకి తన పథకాలు వర్తింపజేస్తాయన్నారు. ప్రతి రైతు బాధ్యతగా ఆలోచించి ఈ రెండు మూడు రోజుల్లో పట్టా పాస్ పుస్తకం కలిగి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకుని వెళ్లాలని ఆయన రైతుల కోరారు. ఏ ఒక్క రైతు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ పథకాలు అందకుండా పోతాయని, ఈనెల 25వ తేదీ లోపు రైతులందరూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.









## కందుకూరుపై

# ముఖ్యమంత్రి వరాల జల్లు

**1800 ఎకరాల భూ సమస్యకు మోక్షం**

**మునిసిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు**

**నియోజకవర్గానికి వృత్తి నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన**

**నియోజకవర్గ సమస్యలు వివరించిన ఎమ్మెల్యే**

**స్పందించిన ముఖ్యమంత్రి**

**కందుకూరు అస్త్రం ప్రతినిధి:** కందుకూరు నియోజవర్గంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరాల జల్లు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి నేరుగా కలిసి దీంతో స్పందించిన ముఖ్యమంత్రి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇస్తూ వరాలజల్లు కురిపించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లారు.స్వర్ణ ఆంధ్ర, స్వర్ణ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కందుకూరులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే పలు సమస్యలను ప్రస్తావించారు. కందుకూరులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, రోడ్ల విస్తరణ చేపడితే వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారన్నారు.ప్రత్యామ్నాయంగా కందుకూరు పట్టణానికి ఉత్తరం వైపు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి విన్నవించారు. కందుకూరు మున్సిపాలిటీకి 2007 తర్వాత ఎన్నికలు జరగకపోవడం వల్ల నిధులు పెద్దగా రావడం లేదని సీఎం దృష్టికి తెచ్చారు. కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి







నిధులు కేటాయించాలని కోరారు.కందుకూరు చుట్టుపక్కల నాలుగు గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యను ఇంటూరి నాగేశ్వరరావు ఈ సందర్భంగా ప్రధానంగా ప్రస్తావించారు. రైతులకు చెందిన సుమారు 18 వందల ఎకరాలు, గర్భ కండ్రికగా రికార్డుల్లో ఉన్నాయని, దానివల్ల భూముల అమ్మకాలు కొనుగోలు జరగడం లేదన్నారు. క్రయవిక్రయాలు లేక రైతులు నష్టపోతున్నారని, కనీసం ఆడపిల్లల పెళ్లిళ్లు చేయాలన్నా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.రాళ్లపాడు ప్రాజెక్టుకు సంబంధించి సోమశిల నుంచి నీరు వచ్చే గొట్టిపాటి కొండపనాయుడు కెనాల్ ను పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు.నియోజకవర్గ పరిధిలో ప్రవహిస్తున్న ఉప్పుటేరు, మన్నేరు, పాలేరు నదులపై చచెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా నీటిని పొలాలకు మళ్లించవచ్చని, ఆ దిశగా నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లా నుంచి విడదీసి నెల్లూరు జిల్లాలో కలపడాన్ని ఎమ్మెల్యే గుర్తుచేస్తూగతంలో ఇచ్చిన హామీ మేరకు కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలోని ఉంచాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చంద్రబాబు నాయుడును కోరారు. కందుకూరు రూరల్ మండల పరిధిలోని గ్రామాలకు రామతీర్థం నీటిని సరఫరా చేసేలా కొత్త పథకం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇంకా పలు సమస్యలపై ఎంఎల్ఏ విన్నవించారు.కందుకూరు పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరాల జల్లు కురిపించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రస్తావించిన అంశాలలో . భూ సమస్య. కందుకూరు చుట్టుపక్కల వెంకటాద్రిపాలెం, దూబగుంట, ఎర్రగుంటపాలెం, మహదేవపురం, గ్రామాల్లోని 1800 ఎకరాల భూమి, చాలా సంవత్సరాలుగా గర్భకండ్రిక భూములుగా రికార్డులలో నమోదయింది. దానివల్ల భూముల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. ఆర్థిక ఇబ్బందులతో భూమి అమ్ముకోవాలనుకున్నా కుదరక రైతులు అగచాట్లు పడుతున్నారు. భూ సమస్యను పరిష్కరించాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సదరు భూములను ఆన్ లైన్ లో గర్భ కండ్రిక భూముల నుంచి తొలగిస్తూ జీవో విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరా, రోడ్లు, సైడ్ కాలవల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కోసం కోసం 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా కందుకూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు కూడా సీఎం ప్రకటించారు.కందుకూరు నియోజకవర్గంను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే విషయంలో ముఖ్యమంత్రి పునర్విభజన అంశంపై కొన్ని సమస్యలు ఉన్నాయని చెబుతూ, వీలైనంత త్వరగా ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా నిర్ణయంతీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.రామాయపట్నం పోర్టు, బిపిసిఎల్ రిఫైనరీ కి సంబంధించి భూ సేకరణ విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రైతులు మంచి మనసుతో ముందుకు వచ్చి పరిశ్రమల కోసం భూములు ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. చివరగా ఎంఎల్ ఏ మాట్లాడుతూ రైతుల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపిన ముఖ్యమంత్రికి 4 గ్రామాల రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్ పాల్గొన్నారు.





